# రామాలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్ వారిచే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. తనతరం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య దేవాలయంలోకి వచ్చిన ప్రజలకు పక్షులకు మంచి నీడ ఫలాలు అందించాలని భవిష్యత్ తరాలకు కూడా మేలు జరగాలని వేప మొక్కను నాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ ఇంతకుముందు కూడా ఈ దేవాలయంలో వన ప్రేమికుడు సమ్మయ్య గ్రామ ప్రముఖులచేత రావి రామ సీతాఫలం మారేడు దళం కొబ్బరి ఉసిరి వెలగ కొన్ని పూల మొక్కలు నాటించడం జరిగిందన్నారు. కొన్ని వృక్షాలు అయినవి పూలు పూస్తున్నవి సంతోషంగా ఉందని సమ్మయ్య సేవను అభినందించారు. ఈ చెట్టు ఇంకా వటవృక్షాలు కావాలని ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలకృష్ణమూర్తి ఆలయ కమిటీ కోశాధికారి తాటిపర్తి అంజన్ రెడ్డి, రామాలయ కమిటీ మాజీ చైర్మన్ వల్లెం కృష్ణారెడ్డి మాజీ తొలి మహిళా సర్పంచ్ పరకాల సుగుణమ్మ -సారయ్య, మాజీ సర్పంచ్ బోళ్ల చంద్రమౌళి,బొంపెల్లి తాటిపర్తి నాగేంద్రమ్మ, శ్రీనివాసరావు మనుబోతుల రమణారెడ్డి బోళ్ల ఆనందయ్య కాసు మల్లికార్జున్ రెడ్డి జర్నలిస్ట్ కాడబోయిన రాజ్ కుమార్ దొంగల వేణు ఐటికాల సంజీవయ్య బోళ్ల చంద్రయ్య,దొంగల ఐలయ్య మోహన్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మహిళలను ధనవంతులు చేయడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి





**తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 7:** వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో జరిగిన అధికారిక సమావేశంలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని,నెక్కొండ మండలంలోని మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాల డబ్బులకు సంబంధించిన చెక్కు, మరియు నెక్కొండ మండలంలోని భారతి మండల సమాఖ్య కు బస్ ను కొనుగోలు చేసుకొని, ఆర్థికంగా ఎదగడం కోసం 36 లక్షల రూపాయల చెక్కుల ను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఏపీ డి కె. రేణుకాదేవి గార్ల తో కలిసి ఎమ్మెల్యే గారు అందించారు.ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా వారికి ఆర్థికంగా చేయూతను అందిస్తోందని, అలాగే మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు పోతున్నదని అన్నారు. మహిళలు ప్రభుత్వం ద్వారా అందించే రుణాలను సద్వినియం చేసుకొని, వివిధ వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ , నెక్కొండ ఏపీఎం శ్రీనివాస్, సీసీ రవి,నెక్కొండ భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య, నెక్కొండ వివోఏలు మూసిన అరుణ, పెండ్యాల శ్రీలేఖ, ఈదునూరి వెంకటరమణ, ఏకాంబరం,రాధిక మరియు మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,ఏజిపి బండి శివకుమార్, రావుల మహిపాల్ రెడ్డి,నెక్కొండకు చెందిన మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# అవుతాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు











**తొలి అక్షరం/పెద్ద వంగర ఏప్రిల్ 7:** మండలం లోని అవుతాపురం గ్రామం లో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పినగాని కళాధర్ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్, మండల విద్యాధికారి బుదారపు శ్రీనివాస్,గెజిటెడ్ హెడ్మాస్టర్లు ఎర్రోజు విజయకుమార్ టి.శేషవల్లి ఐ. లీలాశోభారాణి తదితరులు హాజరైనారు.క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ మాట్లాడుతూ పి ఎం ఎస్ ఆర్ ఐ పథకం ద్వారా వస్తున్నటువంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక వరం లాంటిది అని తెలిపినారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గల సౌకర్యాలు ఏ ప్రైవేట్ బడికి లేవన్నారు .ఇందులో పనిచేసే ఉపాధ్యాయులు చాలా నిష్ణాతులు అని తెలిపినారు.హెడ్మాస్టర్లు విజయ్ కుమార్ మాట్లాడుతూ పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పథకాన్ని అన్ని పాఠశాలలకు విస్తరించాలని కోరినారు పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జడ్పిహెచ్ఎస్ అవుతాపురం లో పాఠశాలకు టెన్త్ క్లాసులో ప్రతి సంవత్సరం ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చిన పిల్లలకు పోల కొండ లక్ష్మయ్య అమృతమ్మ పేర్ల మీద డాక్టర్ పోలకొండ లక్ష్మీ నరసింహామూర్తి వైస్ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డబ్బులు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్,రామ్మోహన్ ,రవి ,శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు ,సింహాద్రి ,శ్రీనివాస్, మహబూబ్ అలీ,నరసయ్య ,సమ్మయ్య ,సోమయ్య మరియు రామతారలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 7:** మండల కేంద్రం లోని ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూరైతుల దళారూలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ అందజేస్తుందని కచ్చితంగా ప్రతి గింజను కూడా రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. కచ్చితంగా క్వింటాలకు సన్నటి వడ్లకి ఈసారి కూడా రూ.500 బోనస్ ఇస్తుందని, రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చేర్మెన్ ,హన్మాండ్లు తిరుపతి రెడ్డి. డైరెక్టర్లు గోపాల్ నాయక్, పూర్ణచంధర్, వ్యవసాయ శాఖ అధికారులు ఏ ఓ స్వామి నాథ్. మండల సినియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్. ఉప్పలయ్య. వేణు. శ్రీనివాస్. మల్లికార్జునచారి. మహిళా అధ్యక్షులు దేవేంద్ర. మాదవి.ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పెద్దవంగర మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

- బీజేపీ రాష్ట్ర నాయకులు కే ఎస్ ఆర్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 7:** మండల కేంద్రం లో ఎక్స్ రోడ్ దగ్గర భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు జలగం ఆనంద్ బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపన దినోత్సవ సందర్భంగా పార్టీ నాయకులకు, అభిమానులకు, మద్దతుదారులకు, యావత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్. కో కన్వీనర్ సుంకర నేని కోటి. జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న. ఎంపీటీసీ సాయిని జాన్సీ.రవి.జిల్లా నాయకులు బొచ్చు సురేష్. ప్రోగ్రాం కన్వీనర్ కట్టొజ్ భాస్కర్.కొకన్వీనర్లు కొయ్యది ముకేశ్.కోట కుమార్.బీజేవైఎం మండల అధ్యక్షులు మెరుగు సందీప్.ఎస్టీ మోర్చా మండల నాయకులు జాటోత్ శెంకర్. బూత్ అధ్యక్షులు బైనా కిరణ్. రాంపల్లి హరీష్.తదితరులు పాల్గొన్నారు

# హస్తినాపురంలో ది రేమండ్ షాప్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభం

- ప్రారంభించిన విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవ ప్రముఖ్ బండారి రమేష్
- ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్07:** విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవ ప్రముఖ్ బండారి రమేష్, హస్తినపురం, బీఎన్ రెడ్డి నగర్, విశాల్ మార్ట్ పక్కల ది రేమండ్ షాప్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ఓపెనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, షోరూం యొక్క ప్రత్యేకత, భవిష్యత్ లక్ష్యాలు మరియు సమగ్రతపై గొప్ప అభిప్రాయాలు పంచుకున్నారు. రాజేందర్ షోరూం డిజైన్, వినూత్నత మరియు ఆధునిక సౌకర్యాల పై అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం, వినూత్న ఆలోచనలతో నడపబడుతున్న వ్యాపార వాతావరణంలో, నూతన ప్రయోగాలు, కస్టమర్ ఫోకస్ మరియు అధునాతన సేవల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, యువ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక జీవనశైలితోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు కచ్చితమైన నియమాలు పాటించాలి
- ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ ఏర్పాటు




**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్07:** నేటి సమాజంలో ప్రజలు ప్రత్యేకమైన జీవనశైలితో ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరిస్తూ వ్యాయామం శారీరక శ్రమ చేస్తే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని షాద్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ. విజయలక్ష్మి అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు,డిప్యూటీ డిఎంహెచ్ఓ.విజయలక్ష్మి హాజరై వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఇందుకోసం తమ దయనందిన జీవితంలో ఆహార నియమాలు పౌష్టికాహారం తీసుకోవడం శరీరానికి తగిన శ్రమ వ్యాయామం ఇవ్వడం చేయాలని సూచించారు. వైద్యులు జగదీష్,సంధ్యా, హెల్త్ ఎడ్యుకేషన్,చించోడ్ పిహెచ్సి. సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తాళ్లూరి మోహన్ రావు మనమరాలు ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్,మువ్వ వెంకటేశ్వర రెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,వజ్రాల వెంకటరెడ్డి,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు

**- విశిష్ట అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం మాజీ చైర్పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్07:** రవీంద్రభారతి హైదరాబాద్ లో ఈ రోజు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం మాజీ చైర్పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళా పురస్కార గ్రహీతులకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరిగింది.

# తెలంగాణ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన నలుగురు

**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 07:** ప్రాథమికోన్నత పాఠశాల బోడ్కతండా నుండి తెలంగాణ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన నలుగురు విద్యార్థులుబానోతు నగేష్(జనరల్ కేటగిరి, వేలేరు, మడికొండ, హన్మకొండ)బానోతు ఈశ్వర్ (బీసీ వెల్ఫేర్, గుమ్మడూరు, మహబూబాబాద్)బానోతు భరత్ కుమార్ (సోషల్ వెల్ఫేర్, మరిపెడ)బానోతు చందు (ఎస్టీ వెల్ఫేర్, దామరవంచ, పెద్ద గూడూరు)లను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్ల మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, వినోద్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన PRTU TS నర్సింహుల పేట మండల అధ్యక్షు లు శ్రీ ఎర్ర పూర్ణచందర్ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో PRTU TS మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, అంగన్వాడి టీచర్ సునీత, శైలజ విద్యార్థులు పాల్గొన్నారు.



